క్లుప్తంగా

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి


నామనాంకపల్లిలో ప్రచారం చేస్తున్న కేతిరెడ్డి సాయిప్రతాప్ రెడ్డి

పెద్దపప్పూరు: ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి కోరారు. మండలంలోని నామనాంకపల్లి, నారాపురం గ్రామాల్లో సోమవారం ఆయన విస్తృత ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెంకటరామిరెడ్డి, ఉపాధి హామీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేమనాథ రెడ్డి, జిల్లా పార్లమెంటు జనరల్ సెక్రటరీ రవి ప్రసాద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామ్మూర్తి రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అమర్‌నాథరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సర్పంచు నొస్సం అశ్విని, నాయకులు రఘునాథ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, లాల్‌శేఖర్ రెడ్డి, భస్కర్‌రెడ్డి, పల్లా గోవిందు, చిన్నిరెడ్డి, దబ్బర శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తాడిపత్రిరూరల్: వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ఎమ్మెల్యే పెద్దారెడ్డిని గెలిపించాలని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వైఎం జాన్సన్, దళిత, క్రిష్టియన్ నాయకులు కోరారు. సోమవారం వారు 11వ వార్డులో ఉన్న పోరాట కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ రాఘువేంద్ర ప్రసాద్, విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు కాశీమ నోజ్, నాయకులు రామాంజి, కిట్ట, రామక్రిష్ణ, గణేష్, అంజి, ఎద్దుల ప్రతాప్, జాషువా, వినోద్, బింగి ప్రసాద్, రాయప్ప, సురేష్, విజయ్, నరేంద్ర, వెంకటేష్, శ్రీరాములు, ఆది, రవిప్రకాష్, జాన్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగికి గాయాలు

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లోని నెహ్రూ పార్క్ వద్ద సోమవారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. రైల్వే ఉద్యోగి (లోకో పైలట్) మృత్యుంజయ కుమార్ బైక్‌లో ఆర్ఎస్ నుంచి గుత్తికి వెళుతుండగా బైక్ అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం అనంతపురం రెఫర్ చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వైభవంగా చెన్నకేశవ స్వామి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గుత్తి రూరల్: మండలంలోని చెర్లోపల్లి పంచాయతీ సేవాగఢ్ సమీపంలో కొండపై ఉన్న ఆలయంలో సోమవారం చెన్నకేశవ స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో వేకువజాము నుంచి అర్చకులు మారుతీ ప్రసాద్, శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవ స్వామి కల్యాణాన్ని జరిపించారు. భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం రథోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. మూడు రోజులు పాటు జరిగే చెన్నకేశవ స్వామి ఉత్సవాలు మంగళవారం ముగుస్తాయని అర్చకులు తెలిపారు.

ఎండీయూ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజీనామా


మాట్లాడుతున్న గంగాధర్

తాడిపత్రిటౌన్: తాడిపత్రి పట్టణ మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (ఎండీయూ) అసోసియేషన్ ప్రెసిడెంట్ గంగాధర్ సోమవారం రాజీనామా చేశారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఎండీయూలో ఉద్యోగం ద్వారా కుటుంబాన్ని పోషించుకున్నానన్నారు. ఎండీయూ సిబ్బంది ప్రచారంలో పాల్గొనకూడదనే ఎన్నికల నిబంధన వల్ల రాజీనామా చేశానన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి విజయానికి ప్రచారం నిర్వహిస్తానన్నారు. అనంతరం ఆయన రాజీనామా లేఖను తహసీల్దార్‌కు అందజేశారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుంటాం

- ముఖ్యమంత్రికి మహిళలు, వృద్ధులు, రైతులు, యువత దీవెనలు
- 'మన ఊరికి మన వీరా' కార్యక్రమానికి అపూర్వ స్పందన



ఆకులేడులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల: సంక్షేమ పథకాలతో చాలా లబ్ధి పొందాం. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకుంటామని మహిళలు, వృద్ధులు, రైతులు, యువకులు వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులుతో అన్నారు. మన ఊరికి–మన వీరా ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం శింగనమల మండలంలోని సప్తగిరి క్యాంపస్, లోలూరు క్రాస్, లోలూరు, రఘునాథపురం, ఆకులేడు, మదిరేపల్లి, నాగులగుడ్డం , నాగులగుడ్డం తండా గ్రామాల్లో ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్యలతో కలసి వారు ప్రచారం నిర్వహించారు. లోలూరు క్రాస్‌లో మండలంలోని నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. అక్కడి నుంచి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల ప్రదాత జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని, ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇందుకు ప్రజల నుంచి భారీ స్పందన వచ్చింది. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలతో చాలా లబ్ధి పొందామని సంతోషం వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో మాకు ఏ పథకాలూ రాలేదని, ప్రస్తుత సీఎం జగనన్న ఇంటి వద్దకే వలంటీర్లను పంపి, పథకాలు నేరుగా అందించారని, ఫ్యాన్ గుర్తుకే ఓటు వేస్తామన్నారు.

ప్రజల అభ్యున్నతే జగనన్న లక్ష్యం

రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాల్లో జగనన్న ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా పని చేశారని శంకరనారాయణ, వీరాంజనేయులు అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన సాగిస్తున్నారన్నారు. సచివాలయం, వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి కులమతాలు, రాజకీయ భేదం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తుంటే , టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారన్నారు. వలంటీర్లను చూస్తే చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయన్నారు. దత్త పుత్రుడు కూడా వలంటీర్లను కించపరిచే మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. పేదవాడి కడుపు నింపుతుంటే వారు ఓర్వలేక పోతున్నారన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో నాటక అకాడమీ చైర్‌పర్సన్ ప్రమీల, ఎంపీపీ యోగేశ్వరి, డీసీఎంఎస్ డైరెక్టర్ బొమ్మన శ్రీరామిరెడ్డి, ఎంసీఎం డైరెక్టర్ జయసుధ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్‌పర్సన్ మూడ్ గీత, మహిళా రాష్ట్ర విభాగం ప్రధాన కార్యదర్శి లలిత కళ్యాణి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఎన్‌వీ నారాయణ, ఎంపీటీసీ మెరార్జీ, పార్టీ మండల కన్వీనర్ బాలకృష్ణ, నాయకులు కంచిరెడ్డి భాస్కర్ రెడ్డి, గురుగుంట్ల అంజన్‌రెడ్డి, వేణుగోపాలరెడ్డి, ఆకులేడు రామాంజనేయులు, మదిరేపల్లి రవీంద్రారెడ్డి, శ్రీనివాసులునాయక్, రవికుమార్‌నాయక్, భద్యానాయక్తదితరులు పాల్గొన్నారు.

నాగులగుడ్డం తండాలో పల్లె నిద్ర

వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వీరాంజనేయులు ప్రచారం నాగులగుడ్డం తండాలో ముగిసింది. రాత్రి అక్కడే పల్లె నిద్ర చేశారు. అక్కడ గ్రామస్తులతో మాట్లాడారు. ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


నాగులగుడ్డం తండా పల్లె నిద్రలో మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు

నేడు 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం

పుట్లూరు: మండలంలోని ఎల్లుట్ల, జంగంరెడ్డి పేట, మడుగుపల్లి గ్రామాల్లో మంగళవారం 'మన ఊరికి మన వీరా' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరావు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమానికి శింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజనేయులు హాజరై ప్రచారం చేస్తారన్నారు. ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

భోగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

పామిడి: పట్టణంలోని భోగేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మూలవిరాట్‌ను శోభాయానంగా అలంకరించారు. అర్చకులు దేవగుడి రామేశ్వరశర్మ, చంద్రాశర్మ, అనిల్ తదితరుల మంత్రోచ్ఛరణల నడుమ సప్తరుషి హారతి వంటి పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. శివనామ స్మరణతో మార్మోగింది.

కనులపండువగా చింతల వేంకటరమణుడి కల్యాణోత్సం


అలంకరణలో వేంకటరమణస్వామి, ఆనందవల్లి నాయకి

తాడిపత్రి: పట్టణంలోని చింతల వేంకట రమణ స్వామి ఆలయంలో కల్యాణోత్సవం సోమవారం కనుల పండువగా నిర్వహించారు. చింతల వేంకట రమణ స్వామి సతీమణి ఆనందవల్లి నాయకి అమ్మవారి జన్మదినాన్ని పురస్కరించుకుని అర్చకులు భక్తుల సమక్షంలో కల్యాణోత్సవం జరిపించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కందిగోపుల మురళీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తరలివచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించారు.

జగనన్నతోనే సంక్షేమ పథకాలు

- టీడీపీకి ఓటేస్తే అరాచకాలు మొదలవుతాయి
- గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: రాష్ట్రంలో నవరత్నాల్లాంటి సంక్షేమ పథకాలు యథావిధిగా అమలు కావాలన్నా, సచివాలయ, వలంటీర్ వ్యవస్థలు కొనసాగాలన్నా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని 1, 2, 18, 19, 20, 15, 16, 17 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్.భవాని అధ్యక్షతన వైఎస్సార్‌సీపీ కుటుంబసభ్యుల ఆత్మీయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి చేపట్టాల్సిన చర్యల గురించి నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో సంపూర్ణంగా పేదరిక నిర్మూలన జరగాలంటే జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు. జగనన్న సహకారంతో, ప్రజలందరి ఆశీర్వాదంతో గుంతకల్లు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరగని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానన్నారు. తిమ్మాపురం–నల్లదాసరి గ్రామాల మధ్య రూ.1,000 కోట్లతో సోలార్‌పవర్ గ్రిడ్ పనులు ప్రారంభం కానున్నాయని, ఈ ప్రాజెక్టు పూర్తయితే స్థానికంగా సుమారు 1500 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి శంకర్‌నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి తనను అఖండ మెజార్టీతో గెలిపించాలని వెంకటరామిరెడ్డి కోరారు.

టీడీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం రావణ కాష్టమే

ప్రజలు పొరపాటున టీడీపీకి ఓటేస్తే రాష్ట్రం రావణకాష్టంగా మారుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రశాంతంగా ఉన్న గుంతకల్లులో అరాచకాలు సృష్టించేందుకు టీడీపీ టిక్కెట్ ఆశిస్తున్న పక్క జిల్లాకు చెందిన నేతలు ఇక్కడ తిరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారన్నారు. అలాంటి అరాచక శక్తులకు ఓటేస్తే ప్రజల ఆస్తులకు రక్షణ ఉండదన్నారు. ప్రజలు వైఎస్సార్‌సీపీకి ఓటేసి సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టాలని ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రభాకర్, మెహరున్నీసా, మాణిక్యం, నాగరత్న, అర్షియాబేగం, మాచర్ల శివ, మున్సిపల్ మాజీ చైర్మన్లు రామలింగప్ప, రామాంజనేయులు, బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఉదయ్‌కిరణ్, వార్డు ఇన్‌చార్జ్‌లు తాడూరు గోపి, బ్రహ్మ, పీఎస్ మస్తాన్, వాసు, యూనస్, ఖాదర్‌బాషా, నాయకులు యుగంధర్‌రెడ్డి, ఎద్దుల శంకర్, దశరథరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్లను కించపరచిన 'బొజ్జల'ను శిక్షించాలి: ఎమ్మెల్యే



గుంతకల్లుటౌన్: ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సంక్షేమ వారధులుగా పనిచేస్తున్న వలంటీర్లను జీహాదీలు, టెర్రరిస్టులతో పోలుస్తూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేసి శిక్షించాలని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రూ.5 వేల గౌరవవేతనంతో సమాజంలో నిస్వార్థంగా పనిచేస్తున్న వలంటీర్లను స్లీపర్‌సెల్స్, జిహాదీలంటూ సుధీర్ అవమానకరంగా వ్యాఖ్యానించడాన్ని ఎమ్మెల్యే వైవీఆర్ ఖండించారు. కరోనాలాంటి విపత్కర సమయాల్లో టీడీపీ నేతలంతా ఇళ్లల్లో దాక్కుంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వలంటీర్లు ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించిన యోధులన్నారు. వలంటీర్లను చూస్తే టీడీపీ, జనసేన పార్టీల గుండెల్లో రైళ్లు పరుగెడతున్నాయన్నారు. ఓటమి భయంతోనే వారు అలా మాట్లాడుతున్నారన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి


వైటీచెరువులో మాట్లాడుతున్న డీఎస్పీ శివ భాస్కర్‌రెడ్డి


చింతకాయమందలో మాట్లాడుతున్న డీఎస్పీ వెంకట శివారెడ్డి

గుంతకల్లు రూరల్/యల్లనూరు: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని డీఎస్పీ శివ భాస్కర్‌రెడ్డి సూచించారు. గుంతకల్లు సబ్ డివిజన్ స్పెషల్ పార్టీ ఫోర్స్‌తో కలసి సోమవారం ఆయన గుంతకల్లు మండలంలోని వైటీ.చెరువు గ్రామంలో పర్యటించారు. పోలీస్ సిబ్బందితో ఫుట్ మార్చ్ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గుంతకల్లు నియోజకవర్గంలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సమస్యలు ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. రూరల్ సీఐ మహేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే యల్లనూరు మండలంలోని చింతకాయమంద, కొడవండ్లపల్లి తదితర గ్రామాల్లో డీఎస్పీ వెంకటశివారెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి ఎన్నికల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్గించారు. కార్యక్రమంలో పుట్లూరు సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్ఐ గిరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

గార్లదిన్నె: ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. సోమవారం సాయంత్రం గార్లదిన్నె డ్యాం రోడ్డులో పోలీసులు ప్రతి వాహనాన్నీ తనిఖీ చేశారు. వాహనాల్లో డబ్బు తరలిస్తుంటే.. అందుకు సంబంధించి ఆధారాలు చూపాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ గురుమూర్తి, జమేధార్ ఫిరోజ్‌ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం విక్రేత అరెస్ట్

పుట్లూరు: మండలంలోని కడవకల్లులో సోమవారం మద్యం బాటిళ్లను తరలిస్తున్న గోపాల్‌నాయుడు అనే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ హేమాద్రి తెలిపారు. యల్లనూరు మండలం కూచివారిపల్లికి చెందిన గోపాల్‌నాయుడు 10 మద్యం బాటిళ్లను తరలిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నామన్నారు.

చలివేంద్రం ప్రారంభం

గుత్తి: పట్టణంలోని రాయల్ సర్కిల్‌లో సోమవారం గేట్స్ ఇంజినీరింగ్ కాలేజీలో ఈసీఈ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభమైంది. కార్యక్రమంలో గేట్స్ ఎండీ రఘునాథ్ రెడ్డి, డైరెక్టర్ వీకే వాణి, ఈసీఈ విభాగం హెచ్ఓడీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

గుంతకల్లుటౌన్: పట్టణంలోని షికారీ కాలనీలో పేకాట ఆడుతున్న ఐదుగురిని సోమవారం అరెస్ట్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ రామసుబ్బయ్య తెలిపారు. వారి నుంచి రూ.5,250 నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఉత్సాహంగా హోలీ సంబరాలు


గుంతకల్లులోని పాండురంగస్వామి ఆలయం వద్ద హోలీ వేడుకల దృశ్యం


గార్లదిన్నె మండలం యర్రగుంట్లలో రంగులు చల్లుకుంటున్న చిన్నారులు

గుంతకల్లుటౌన్/గార్లదిన్నె/పెద్దవడుగూరు: గుంతకల్లులో సోమవారం హోలీ సంబరాలు మిన్నంటాయి. చిన్నా,పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. మండీబజార్‌లో రాజస్థాన్ సమాజ్ ఆధ్వర్యంలో హోలీ అట్టహాసంగా జరిగింది. పాండురంగస్వామి ఆలయం వద్ద భావసార క్షత్రియ కులస్తులతో పాటు పట్టణంలో వివిధ కులాలు, మతాలకతీతంగా ఈ వేడుకలు జరుపుకున్నారు. అలాగే గార్లదిన్నె, పెద్దవడుగూరు మండలాల్లో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

గుత్తి: రోడ్డు ప్రమాదంలో రాజు అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన అతడు స్నేహితుడితో కలసి సోమవారం బైక్‌లో గుత్తి నుంచి ఆర్ఎస్‌కు వెళుతుండగా మన్రో సత్రం వద్ద ముందు వెళ్తున్న బైక్‌ను ఢీ కొన్నాడు. ప్రమాదంలో రాజు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వేలం నిర్వహణపై జేసీ నిర్లక్ష్యం

- రూ.లక్షల్లో నష్టపోనున్న మున్సిపాలిటీ

తాడిపత్రిరూరల్: మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పుణ్యమా అని మున్సిపాలిటీకి ఆదాయం తీసుకువచ్చే మార్కెట్ వేలం నిర్వహణ ఈ ఏడాది అలస్యమవుతోంది. ఫిబ్రవరిలో జరగాల్సిన వేలాన్ని నెలరోజులు దాటినా పట్టించుకోవడం లేదు. మరో వారం రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుంది. అయినప్పటికీ వేలం నిర్వహణ గురించి మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదు. గడువు లోపు వేలం నిర్వహించి కొత్తవారికి లీజును అప్పగించకుంటే అధికారులు మార్కెట్ ఫీజుల కోసం రోడ్డెక్కక తప్పని పరిస్థితి. లేకుంటే గత ఏడాది మాదిరి వేలం నిర్వహించేంత వరకూ వసూలు చేసే వారు లేక మున్సిపాలిటీ ఆదాయాన్ని కోల్పోక తప్పని పరిస్థితి. కాగా ఈనెల 12న జరిగిన బడ్జెట్ సమావేశంలో వేలానికి సంబంధించి కౌన్సిల్ తీర్మానం ఎందుకు చేయలేదన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేదు.

జేసీ నోటి దురుసుకు భయపడి..

మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి నోటి దురుసుకు కమిషనర్‌తో పాటు సిబ్బంది హడలిపోతున్నారు. గత ఫిబ్రవరిలో మార్కెట్ వేలం వేయడానికి సిబ్బంది రికార్డులను తయారుచేసి అప్పటి కమిషనర్ రవి టెబుల్‌పై పెట్టారు. అప్పటికే చైర్మన్, కమిషనర్ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి కావడంతో ఆయన వెనుకంజ వేశారు. ఈ బాధ్యతను సిబ్బందికి అప్పగించే ధైర్యం చేయలేక పోయారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఇటీవల కమిషనర్‌గా రామ్మోహన్ బాధ్యతలు తీసుకున్నారు. ఆయన కూడా జేసీ వద్దకు వెళ్లడానికి జంకుతున్నారు.

రూ.లక్షల్లో ఆదాయం కోల్పోనున్న మున్సిపాలిటీ

గడువు సమీపిస్తున్నా వేలం ద్వారా కొత్త లీజు దారులను ఎంపిక చేయకపోవడంతో మరోసారి మున్సిపాలిటీ రూ.ఆరు లక్షలకు పైగా ఆదాయం కోల్పోనుందా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గత 2023–24 వేలం మూడు నెలల ఆలస్యంగా జరిగింది. మే నెలలో వేలం నిర్వహించగా పది నెలలకు మున్సిపాలిటీకి లీజు రూపంలో రూ. 31.91 లక్షల ఆదాయం వచ్చింది. దీని ప్రకారం ఏప్రిల్, మే మాసాల్లో రూ. నెలకు మూడు లక్షలకు పైగా ఆదాయాన్ని మునిసిపాలిటీ కోల్పోయింది. ఈ ఏడాది కూడా వేలం పాటలు ఆలస్యం కానుండటంతో మున్సిపాలిటీకి రూ.లక్షల్లో నష్టం వాటిల్లనుంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించాలి.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

పామిడి: పట్టణంలోని పదోవార్డు పరిధిలో ఉన్న గరిడివీధి వాసి మృతుడు రమేష్ అంత్యక్రియలకు సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఆర్థికసాయం అందజేశారు. గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం చేశారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అలాగే బాధిత కుటుంబాన్ని పరామర్శించిన పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ రూ.2 వేలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బోయ రామచంద్ర, అనుంపల్లి, కార్పెంటర్ ఈశ్వరయ్య, గొర్ల సుంకన్న తదితరులు పాల్గొన్నారు

రంగనాథ స్వామి ఆలయ ఈఓగా రాణి

గుత్తి రూరల్: మండలంలోని తొండపాడు బొలికొండ రంగనాథ స్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారిగా రాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆలయానికి గత రెండేళ్లుగా రెగ్యులర్ ఈఓ లేకపోవడంతో ఇన్‌చార్జ్ ఈఓగా దేవదాసు కొనసాగారు. ఇటీవల జరిగిన రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల అనంతరం ప్రభుత్వం రంగనాథ స్వామి ఆలయానికి రెగ్యులర్ ఈఓగా రాణిని నియమించింది. సోమవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. అనంతం ఈఓను ఆలయ సిబ్బంది బాలుమోహన్, రామకృష్ణ తదితరులు సన్మానించారు.

స్పిరిట్ ఫ్యాక్టరీ వద్దంటూ ఆందోళన

బుక్కరాయసముద్రం: మండలంలోని రేకులకుంట సమీపంలో ఆర్‌జేసీ ఆగ్రో ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న స్పిరిట్ తయారి ఫ్యాక్టరీ వద్దంటూ గ్రామస్తులు ఆందోళన నిర్వహించారు. గ్రామంలో బీర్లు తయారు చేసే స్పిరిట్ వల్ల పంట పొలాలు కాలుష్యమైపోతాయన్నారు. పంటలు దెబ్బ తినడంతో పాటు ప్రజల ఆరోగ్యం పాడవుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఫ్యాక్టరీ పనులు ఆపాలని కోరారు. కార్యక్రమంలో సాకే నారాయణస్వామి, సాకే లక్ష్మి నారాయణ, ఆదిశేషు, కుళ్లాయప్ప, తిరుపతయ్య, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.